1st Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక


Good for Health — Best for Readers — THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 89 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 03 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 89 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Friday 03 April 2026 PAGES : 8 PRICE : 3/-

# ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)



గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది.

ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## రాజధానికి పట్టిన గ్రహణం వీడింది.. ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకుందాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)

ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన హామీ లభించింది. ఈ మేరకు ప్రవేశపెట్టిన ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదముద్ర వేశాయి. ఈ చారిత్రాత్మక పరిణామం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.

ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజారాజధానికి చట్టబద్ధత లభించింది" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని నేడు రాత్రి 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి వేడుకలు జరుపుకోవాలని ప్రజలను కోరారు. దీపాలతో సెల్ఫీ తీసుకుని 'మన రాజధాని మన గౌరవం' అంటూ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. బిల్లుపై చర్చ జరిగిన సమయంలో రాజ్యసభ గ్యాలరీ నుంచి లోకేశ్ ప్రక్రియను పర్యవేక్షించారు. బిల్లు ఆమోదం పొందాక, దీనికి సహకరించిన పలు పార్టీల ఎంపీలను ఆయన నేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాజ్యసభ క్యాంటీన్‌లో వారితో భేటీ అయ్యారు. గురువారం రాజ్యసభలో ఈ బిల్లుపై దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగాక ఆమోదం లభించింది. తదుపరి ప్రక్రియలో భాగంగా కేంద్ర కేబినెట్ దీనికి పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి, రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం తర్వాత కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో అమరావతికి చట్టబద్ధత ప్రక్రియ పూర్తవుతుంది.

## 'అమరావతి బిల్లు'కు రాజ్యసభ ఆమోదం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. అంతకుముందు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఎంపీ రేణుకా చౌదరి చర్చ ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైకాపా వాకౌట్ చేసింది. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. ▶మిగతా 2లో

## ఉచిత విద్యుత్ పథకంతో చేనేత కుటుంబాలకు ఉపశమనం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమల్లోకి తెచ్చి మరో ఎన్నికల హామీని నెరవేర్చిందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ పథకం కింద మగ్గానికి 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందిస్తోందని ఎక్స్ వేదికగా బుధవారం పోస్ట్ చేశారు. 'ఈ పథకం అమలుతో చేనేత కుటుంబాలకు ఉత్పత్తి వ్యయం తగ్గి ఉపశమనం కలుగుతుంది. 2017లో చేనేత కార్మికులు నన్ను కలిసి వారి కష్టాలు చెప్పినప్పుడు ▶మిగతా 2లో

## పైశాచిక ఆనందాన్ని పొందే వ్యక్తి జగన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)

అమరావతి రాజధాని విషయంలో జగన్ తొలి నుంచి విషం కక్కుతున్నారు.. ప్రజాభీష్టానికి భిన్నంగా జగన్ ప్రవర్తించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్న తీరును తెలుగు జాతి గమనిస్తోంది.. ప్రజలు ఆయన్ను ఎన్నటికీ క్షమించరు.. అంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెనాలిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 'ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరుగుతుంటే చూడలేని వ్యక్తి జగన్. రాష్ట్రానికి రాజధాని ఏర్పడితే పెట్టు బడులు రావడంతో పాటు మరింత ప్రగతి సాధిస్తుంది. యువతకు ఉపాధి లభిస్తుందన్న సదాశయంతో రాజధాని నిర్మాణానికి గత తెదేపా ప్రభుత్వం పునాదులు వేసినప్పుడు దానిని కొనసాగించాలన్న బాధ్యత ఉందన్నారు. మీ పరిపాలనా కాలంలో ఏం చేశారు? పరిపాలన చేతకాక పదవుల కోసం గతంలో రాష్ట్ర విభజనను ఎలా ప్రోత్సహించారో.. ముఖ్యమంత్రి కావడానికి దిల్లీలో ఎటువంటి కార్యక్రమాలు చేశారో, ఇప్పుడు కూడా అదే రీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. ▶మిగతా 2లో

## ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం పూర్తయింది: చంద్రబాబునాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని ఇరిగేషన్ శాఖ తక్కువ సమయంలో పూర్తి చేసిందని ప్రశంసించారు. ఇందుకు ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు ఆయన అభినందనలు తెలిపారు.

దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించామని పేర్కొన్నారు.

డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు వేగవంతమవుతాయని అన్నారు. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తిచేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితమిస్తామని పునరుద్ఘాటించారు.

## అమరావతి సుస్థిరంగా ఉండాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)

"మేం అమరావతికి చట్టబద్ధతను రాజకీయ కారణాలతో కాకుండా నైతిక, రాజ్యాంగ కారణాలతో అడుగుతున్నాం. రాష్ట్రం రెండోసారి రాజధానిని



పోగొట్టుకోకుండా రక్షణ కల్పించడం కోసమే చట్టబద్ధ గుర్తింపు కోరుతున్నాం. రాజధానిని మారుస్తారన్న అనిశ్చితి పెట్టుబడిదార్లను వెంటాడకూడదు. విడిపోయిన రాష్ట్రాలకు సుస్థిరత అవసరం. ఇకపై అమరావతిని వివాదంగా కాకుండా ▶మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధత బిల్లు.. రైతుల విజయం

### ఎంపీ రేణుకాచౌదరి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 02)



అమరావతికి చట్టబద్ధత బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టడం ఆ ప్రాంత రైతుల విజయమని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. బిల్లుపై నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు. " ఏపీ రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టత ఉంది. దీంతో పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం ▶మిగతా 2లో

## 'అమరావతి బిల్లు'కు రాజ్యసభ ఆమోదం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 02)

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్‌ను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పరోక్షంగా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందన్నారు. కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఉగ్ర చర్యలపై గతంలో దీటుగా బదులిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న వేళ రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "ప్రస్తుత పరిస్థితుల్లో మన పొరుగు దేశం ఏవైనా కవ్వింపు చర్యలకు పాల్పడవచ్చు. ఒకవేళ అదే జరిగితే.. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

ంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. అంతకుముందు ▶మిగతా 2లో

## మొదటిపేజీ తరువాయి

## ‘అమరావతి బిల్లు’కు రాజ్యసభ ఆమోదం

రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరావతికి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో అమరావతి చట్టబద్ధత బిల్లు చట్టంగా మారనుంది. మొత్తం 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు ఈ బిల్లుపై చర్చలో పాల్గొనగా.. 10 పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.

## ‘అమరావతి బిల్లు’కు రాజ్యసభ ఆమోదం

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఎంపీ రేణుకా చౌదరి చర్చ ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైకాపా వాకౌట్ చేసింది. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే.రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరావతికి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో అమరావతి చట్టబద్ధత బిల్లు చట్టంగా మారనుంది. మొత్తం 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు ఈ బిల్లుపై చర్చలో పాల్గొనగా.. 10 పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.

## ఉచిత విద్యుత్ పథకంతో చేనేత కుటుంబాలకు ఉపశమనం

నా మనసు చలించింది. వారికి నా వంతు అండగా నిలిచేందుకు చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేందుకు ముందుకొచ్చా. వారంలో ఒక రోజు ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చా. అది యువతలో చైతన్యం నింపింది. నివార్ తుపాను కారణంగా వెంకటగిరి చేనేత మగ్గాలకు నష్టం జరిగినప్పుడు స్వయంగా వెళ్లి వారి కష్టాల్ని చూసి అండగా ఉంటానని భరోసానిచ్చా. ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షంగా ఉన్నందుకు ఆనందంగా ఉంది’ అని పేర్కొన్నారు.

## పైశాచిక ఆనందాన్ని పొందే వ్యక్తి జగన్

‘మూడు రాజధానులంటూ ప్రజలు, ప్రాంతాల నడుమ చిచ్చు పెడుతూ గతంలో మీరు తీసుకున్న నిర్ణయానికి ప్రజల ఆమోదం లభించలేదు. అమరావతిపై ప్రజల్లో ఆందోళన పెంచడానికి, ప్రజా వేదికను కూల్చి విధ్వంసాన్ని సృష్టించారు. రైతులను, మహిళలను తీవ్రంగా అవమానించారు. ఇప్పుడు కూడా శాసనసభకు రాకుండా.. అభిప్రాయాలు చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం హేయం. బెంగళూరులో ఇల్లు కట్టుకుని అక్కడకు ఎందుకు వెళ్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. బెంగళూరుకు, ఏపీకి ఏమి సంబంధం’? అంటూ ప్రశ్నించారు. అమరావతి రాజధాని అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## అమరావతి సుస్థిరంగా ఉండాలి

ఒక పాఠంగా గుర్తుంచుకోవాలి. ప్రజలు ప్రభుత్వాన్ని నమ్మితే దాన్ని నిలబెడుతుందని నిరూపించాలి. అమరావతి కలకాలం సుస్థిరంగా, న్యాయబద్ధంగా, అందరూ గర్వపడే రాజధానిగా ఉండాలని, త్యాగాలను భారత ప్రభుత్వం ఎలా గుర్తిస్తుందో చెప్పే సాక్ష్యంగా నిలవాలి” అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. 2019–24 మధ్య కాలంలో ఏపీ రాజధాని తీవ్ర అనిశ్చితిని చవిచూసింది. గత వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అనాలోచిత నిర్ణయం తీసుకుంది. అమరావతిని రాజధానిగా అంగీకరిస్తున్నానని ప్రతిపక్ష హోదాలో చెప్పిన వ్యక్తి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్గించాలి. అందుకు మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు కల్పించాలి.

## అమరావతికి చట్టబద్ధత బిల్లు.. రైతుల విజయం

మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదు. 12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదు. కేంద్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందే. ఇప్పటి వరకు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి”అని రేణుకా చౌదరి కోరారు.

## హృదయం లేని అవినీతి తిమింగలం టిడిపి పేదల రక్తాన్ని పీల్చే జలగలు టీడీపీ నాయకులు

### వైసీపీ సర్పంచుల డబ్బు ఎవరైతే ఆపారో వారి లెక్కలు తెలుస్తా

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజం

### వైసీపీ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్








**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 2)**
హృదయం లేని అవినీతి తిమింగలం టిడిపి అని, పేదల రక్తాన్ని పీల్చే జలగలు టీడీపీ నాయకులు అని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియం కార్యాలయంలో 5 మండలాల సర్పంచ్‌లకు పదవీ విరమణ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల ప్రతిపక్షంలో వైసీపీ సర్పంచ్‌లు టీడీపీ నాయకులు, సర్పంచులు ప్రభుత్వ ఒత్తిడులను సైతం నిల్చొని ప్రజలకు సేవ అందించడం హర్షనీయమని, వారి సేవ ఆదర్శం అని కొనియాడారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ సర్పంచ్‌లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. వైసీపీ సర్పంచుల డబ్బులు ఎవరైతే ఆపారో వారందరి లెక్కలు తేలుస్తానని టీడీపీ నాయకుల పై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ముసలారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, గంట రమణారెడ్డి, ఎంపీపీలు అంజిరెడ్డి, గుమ్మా పద్మజా ఎల్లేష్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పేరువ సేనారెడ్డి, మాజీ ఎంపీపీలు బాల గురవయ్య, ఓబుల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు సుబ్బయ్య, నాగేశ్వరరావు, జిల్లా, నియోజకవర్గ, మండల, నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై కూటమి నాయకులు సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 2)**
అమరావతికి చట్టబద్ధతకై రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని కూటమి నాయకులు అధ్వర్యంలో గురువారం రెవెన్యూ కార్యాలయం వద్ద గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద దీపాలు వెలిగించి పూజలు జరిపి తదుపరి మిఠాయిలు పంచుకొని సంఘీభావం తెలిపారు.ఇ కార్యక్రమంలో కూటమి నాయకులు మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, తుమ్మలపెంట జయరావు, గంటా నరసింహారావు శిఖరం సూరిబాబు, కోట రామకృష్ణ, భయ్యా సతీష్ కుమార్, ధర్మవరపు యేసునారాయణ, మోటుమర్రి వెంకటేశ్వరరావు, శెట్టి సాంబయ్య, మెట్టు సుబ్బారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎల్లావుల వెంకటేశ్వర్లు, పోలకం చందు, సోపిరాల మహిళా మణులు, జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి బడ్జెట్ ఎంతగానో ఉపయోగం



### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 2)**
మార్కాపురం జిల్లా సర్వోతో ముఖాభివృద్ధికి బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. గురువారం ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో 2026– 27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఔట్రీచ్ క్యాంపెయిన్ ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ,వ్యాయాలను అంచనావేసు కుంటూప్రజల ఆశయం కోసం ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రణాళికలనురూ పొందిస్తుందని అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకాశం జిల్లా కోసం 4 వేల 200 కోట్ల రూపాయలు మార్కాపురం జిల్లాకు 2 వేల 725 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు, మండలాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రభుత్వం బడ్జెట్‌లో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు, సూపర్ సిక్స్ కార్యక్రమాలను అమలు చేయడానికి నిధులు ఖర్చు చేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు చేరువ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర బడ్జెట్ గురించి ప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు, సంతనూతలపాడు, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బిఎన్ విజయ్ కుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, పులి శ్రీనివాసులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన వైసీపీ యువనేత తుమ్మిశెట్టి సునీల్



**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 2)**
తాడేపల్లి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో బద్వేలు వైఎస్ఆర్సిపి యువ నాయకులు తుమ్మిశెట్టి సునీల్ కుమార్ గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ బద్వేల్ నియోజకవర్గంలోని ప్రస్తుత స్థానిక సమస్యల గురించి, పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాల గురించి జగన్ మోహన్ రెడ్డికి వివరించారు. దీని పై స్పందించిన మాజీ ముఖ్యమంత్రి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, కేడర్‌కు అండగా ఉండాలని సునీల్ సూచించారు.

## వసతులు లేక ఇబ్బంది పడుతున్న ఉపాధి కూలీలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 2)**
ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ లేకపోవడంతో కూలీలు ఎండ తీవ్రతకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. వేసవి మూడు నెలల్లో 90 శాతం పని దినాలు పూర్తి చేయాలన్న ధ్యేయంగా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారే తప్ప వసతులు కల్పించడం పై తగిన శ్రద్ధ చూపటం లేదు. మండలంలో కందకాల తవ్వకం, చెరువులు తదితర పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం వరకు పనిచేస్తున్నారు. పని ప్రదేశం మూడు నుంచి ఐదు కిలోమీటర్లు ప్రయాణిస్తారు. అక్కడ నీడ(టెంటు) ప్రథమ చికిత్స కిట్లు కరువయ్యాయి. ఉపాధి కూలీలు చెట్లు నీడలో సేద తీరటం చేస్తున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులు పట్టించుకోని ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

## ఆంధ్ర జాతికి గర్వ కారణం అమరావతి


### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

### రాజధాని బిల్లుకు ఆమోదముద్ర పై హర్షం వ్యక్తం చేసిన చీఫ్ విప్

### రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జీవి



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 2)**
అమరావతి ఆంధ్ర జాతికి గర్వకారణంగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. అమరావతి ని శాశ్వత రాజధానిగా నిలిపే క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడం రాష్ట్ర ప్రజలకు శుభసూచికమన్నారు జీవి ఆంజనేయులు. గత కొద్దిరోజులుగా వ్యక్తిగత పనులపై న్యూజిలాండ్ పర్యటంలో ఉన్న చీఫ్ జీవి ఆంజనేయులు అమరావతికి చట్టబద్ధత లభించిన శుభ తరుణంలో తన సంతోషాన్ని పంచుకునేందుకు వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు నియోజకవర్గం, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్ర ప్రజల కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించిందన్నారు. అమరావతి అభివృద్ధిని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని ఆపటం ఎవరి తరం కాదని జీవీ స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడు ఆంధ్ర రాష్ట్ర విరోధిగా మారారని, పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని బిల్లుకు వైసీపీ సభ్యులు మద్దతు తెలపకపోవడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధాని ఘనంగా తీర్చి దిద్దుతుందని జీవి ఆంజనేయులు అభిప్రాయపడ్డారు. అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఏప్రిల్ రెండవ తేదీని ప్రతి ఏటా పండుగలా నిర్వహించి స్వచ్ఛందంగా వేలాది ఎకరాలు భూములు రాజధానికి త్యాగం చేసిన అన్నదాతలకు సత్కరించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు అమరావతి రాజధానిగా ఆమోదం పొందిన శుభసందర్భంగా జాతీయ జెండా చేతబట్టి దీపాలు వెలిగించి తమ సంతోషాన్ని పంచుకోవాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి బిల్లుకు మద్దతు తెలిపిన సభ్యులకు ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
03.04.26 శుక్రవారం




4


## చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ విజయ సునీతకు
ఆహ్వానపత్రిక
అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

## సూపర్ బజార్ చైర్మన్‌గా పల్లపోతు వెంకటేశ్వర్లు

డైరెక్టర్లుగా పులివర్తి అజయ్, మోటుపల్లి వెంకటేశ్వర్లు
అట్టహాసంగా ప్రమాణస్వీకారం
ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 2)
ఒంగోలు సూపర్ బజార్ చైర్మన్ గా పల్లపోతు వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం అట్టహాసంగా నిర్వహించారు. (తరువాయి 4లో...)





# కాసులిస్తే ఏ ఫైల్ అయినే సై కాసుల్లేకుంటే నై...నై

మండలంలో
దాదాపు 800 కు పైగా
ఎర్రచందనం భూములకు పట్టాలు

22ఏలో ఉన్నా ఇతర ప్రాంతాల వారు
కొనుగోలు చేసిన వాటిని క్లియర్ చేస్తున్న వైనం

సొంత ఊరి వారికి మాత్రం రూల్స్ పేరుతో
తిప్పుతున్న వైనం

కొత్తపల్లిలో గుంటూరుకు
చెందిన వారు కొనుగోలు చేసిన 22ఏ
భూమికి ఆగమేఘాలపైన
పాస్‌పుస్తకాలు మంజూరు?

నిజమైన వారిని మాత్రం ఏడాదిగా రూల్స్
పేరుతో తిప్పుకుంటున్న వైనం

ఇదీ కొనకనమిట్ల తహశీల్దార్
పనితీరు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 2)
ఆయనకు కాసులిస్తే ఏ ఫైల్ అయినా సరే క్షణాల్లో పని చేస్తారు....కాసులివ్వకుంటే ఏడాది అయినా ఆ ఫైల్ మాత్రం ముందుకు కదలని పరిస్థితి నెలకొంది కొనకనమిట్ల రెవెన్యూ కార్యాలయ తహశీల్దార్ వ్యవహారం. గతంలోనే ఈయన పై అనేక ఆరోపణలు వచ్చినా ఏ ఉన్నతాధికారి కూడా పట్టించుకున్న దాఖలాలులేవు. తహశీల్దార్‌గా తన కార్యాలయానికి వచ్చే వారికి కనీస మర్యాద కూడ ఇవ్వరనే ఆరోపణలు కూడా లేకపోలేదు. కార్యాలయానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి స్థాయి నుంచి మంత్రులు, కలెక్టర్లు చెప్పినా ఈయన మాత్రం వాటిని పెడచెవిన పెడుతుంటారు. ఇవన్నీ ఒకెత్తైతే ఆయనకు ఇష్టం వచ్చిన వారికి ఏ పనులైనా సరే దగ్గరుండి సిబ్బందిని పురమాయించి మరీ కలెక్టర్ కార్యాలయంలోకూడా పనులు చేయిస్తారు. కానీ సాధారణ ప్రజానీకం తమ సొంత స్థలాలు ప్రభుత్వ భూమిగా పడింది మార్చాలని విన్నవించుకున్నా ఏడాది అయినా నేటికీ పట్టించుకున్న పాపానపోలేదు. పైగా అన్ని సక్రమంగా ఉంటేనే తాను పనులు చేస్తానని, ఎలాంటి అవకతవకలు ఉన్నా తాను చేసేది లేదని నిజాయితీగల అధికారిగా తనకు తానుగా చెప్పుకుంటాడు. వాస్తవానికి ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు సుమారు 800కు పైగా ఎర్రచందనం మొక్కలు పెంచుతున్న స్థలాలకు సంబంధించి పాస్‌పుస్తకాలు మంజూరు చేయించినట్లు తెలిసింది. వీటిలో అధికంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కొనకనమిట్ల మండలంలో కొనుగోలు చేసిన వారు కావడం విశేషం. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పెత్తందారులు అధికారికి నచ్చినంత నగదు ముట్టజెప్పి వారి పనులు చక్కబెట్టుకుంటున్నారు. అదే స్థానిక ప్రజలు ఎవరైనా ఒక్క ఫైల్ పెట్టినా వంద కారణాలు చెప్పి వాటిని పక్కనపెట్టడం ఆయన నైజం. ఈ మధ్య కాలంలో గుంటూరుకు చెందిన వారు కొత్తపల్లిలో 22ఏ కి సంబంధించిన భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని 22ఏ లో నుంచి తొలగించేందుకు తన కార్యాలయ సిబ్బందిని కలెక్టరేట్‌లో రెండు రోజుల పాటు ఉంచి మరీ ఆ ఫైల్‌ను 22ఏ నుంచి తొలగించారని విశ్వసనీయ సమాచారం. కానీ వాస్తవానికి మండలంలో చాలా మంది భూ యజమానులు తమ భూములు 22ఏలో నుంచి తొలగించినా అర్జీలు పెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవంటే అతిశయోక్తి కాదు. ఇదీ మండల తహశీల్దార్ పనితీరు. కాసులు ఇచ్చే ఇతర ప్రాంతాలకు చెందిన వారికి మాత్రమే పనులు చేస్తారు. ఎందుకంటే వారు ఎలాగు తహశీల్దార్ పై ఎవరికి ఫిర్యాదులు చేయరు కాబట్టి. ఈ ప్రాంతానికి చెందిన వారైతే ఏదో ఒక సమయంలో అటు స్థానిక నాయకులకో, ఎమ్మెల్యేకో తెలియజేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని భావించిన తహశీల్దార్ కేవలం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసిన వారి పనులు మాత్రం చక్కబెడుతున్నారు. నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం విజయ సునీత ఇప్పటికే రెవెన్యూ సమస్యలను పరిష్కరించకుంటే అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కొనకనమిట్ల మండల తహశీల్దార్ ఇప్పటి వరకు చేసిన ఫైళ్ళను ఒకసారి పరిశీలిస్తే ఆయన మండల ప్రజలకు ఏ మేర పనులు చేశారు...ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఇక్కడ భూములు కొన్న వారికి ఏ మేర పని చేశారో అర్థం అవుతుంది. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ 22ఏ కింద పడిన ప్రయివేటు భూములను వాస్తవాలు పరిశీలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని చెబుతున్నా ఈ తహశీల్దార్ మాత్రం అటు ముఖ్యమంత్రి, ఇటు కలెక్టర్ మాటలను సైతం లెక్క చేయని పరిస్థితి. స్థానిక ప్రజలు ఈ తహశీల్దార్ ఉన్నంత కాలం ఎంత తిరిగినా తమ పనులు కావడం లేదని భావించి అసలు సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి రావడం మానేస్తున్నారంటే తహశీల్దార్ వ్యవహార శైలి ఏ విధంగా ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలి. మరి నూతన జిల్లా కలెక్టర్ అయినా వాస్తవాలను పరిశీలించి కొనకనమిట్ల మండలంలో ఇప్పటి వరకు తహశీల్దార్ ఎవరెవరికి న్యాయం చేశారో, ఏ సమస్యలు పరిష్కరించారో పరిశీలించి చర్యలు తీసుకుంటే మరో తహశీల్దార్ ఇలాంటి తప్పులు చేయకుండా ఉండే పరిస్థితి ఉంటుంది. మరి ఆ దిశగా నూతన కలెక్టర్ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి...!

## తప్పుల్లేని పాస్ పుస్తకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ విజయ సునీత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 2)
రీ సర్వే ద్వారా రైతులకు తప్పుల్లేని పాస్ పుస్తకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. గురువారం మండలంలోని జువ్వలేరు గ్రామంలో రైతులకు నూతన పట్టదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాల వల్ల రైతులకు భూ యాజమాన్య హక్కు సంక్రమిస్తుందన్నారు. మార్కాపురం జిల్లాలో 457 గ్రామాల్లో నాలుగో విడత రీ సర్వే చేపట్టినట్లు తెలిపారు. వీటిలో 24 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, విడతల వారీగా రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు వివరించారు. పాస్ పుస్తకంలో ముద్రించిన క్యూఆర్ కోడ్‌తో భూ యజమాని పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. భూ సమస్యల పై రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, తహసీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, విఆర్ఓలు, ఇతర రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 2)
భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి తెలిపారు. గురువారం మండలంలోని ముప్పవరం గ్రామంలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమం, పశువుల వసతి గృహం శంకుస్థాపన, సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి స్వామి మాట్లాడుతూ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రైతుల పట్టా దారు పాసుపుస్తకాలపై, హద్దు రాళ్లపై తన ఫోటో ముద్రించుకొని 1300 కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేశారన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకి ఇబ్బందికరంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. ఈ నూతన పట్టాదారు పాసుపుస్తకాల లో సాంకేతికతతో కూడిన క్యూఆర్ కోడ్ సిస్టం ద్వారా రైతుల వివరాలు, హద్దులు, లొకేషన్ వంటివి ఉన్నాయని మంత్రి చెప్పారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే పట్టాదారుని వివరాలు, పొలం యొక్క నిర్దిష్టమైన హద్దులు వంటివి ఉంటాయని, ఇంకొక క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే లొకేషన్ (జిపిఎస్) ద్వారా తమ పొలంలోకి నేరుగా వెళ్లేలా ఏర్పాటు చేశామన్నారు. రైతుల వారసులకు తమ భూమి ఎక్కడ ఉందొ అందరికి తెలియదని ఇది వారికి బాగా ఉపయోగపడుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లు సంబంధించి ప్రజలు ఎటువంటి ఆందోళన పడాల్సిన పనిలేదని, ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని, ఆ రుణాలకు వడ్డీలు కడుతూ అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నామన్నారు. ఇది కూటమి ప్రభుత్వానికి ఉన్న దార్శని కత అని మంత్రి స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంలో 21 నెలల కాలంలో 400 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. (తరువాయి 4లో...)

## ఎన్ని ఆర్ధిక ఇబ్బందులున్నా పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మంత్రులు ఆనం, డోలా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 2)
ఎన్నో ఆర్థిక ఒడుదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు పోతున్నట్లు రాష్ట్ర దేవాదాయమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒంగోలు జీజీహెచ్ ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి బడ్జెట్ అవుట్ రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్లు పి రాజాబాబు, యం విజయ సునీత, ఒంగోలు, ఎస్.ఎన్ పాడు, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ కు సంబంధించిన ముఖ్యాంశాలను ప్రజలకు చేరవేయడం కోసం ఈ బడ్జెట్ అవుట్ రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబడిందన్నారు. భారతదేశ చరిత్రలోనే బడ్జెట్ అవుట్ రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక వనరులు, మనం చేసే ఖర్చు ప్రజలు అవగాహన చేసుకోవడం, గుర్తుచేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ ఔట్రీచ్ కార్యక్రమం మార్చి 30 నుండి ఏప్రిల్ 4, 2026 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలలో నిర్వహించబడుతోందన్నారు. కూటమి ప్రభుత్వంన ఏర్పడిన గడిచిన 22 కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుచున్నదన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా (తరువాయి 4లో...)

# ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం







ప్రతి నెలా పెన్షన్స్ రూపంలో సుమారు 2 వేల 700 కోట్ల రూపాయలు పేద ప్రజలకు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. గడిచిన సంవత్సరంలో సుమారు 50 వేల కోట్ల రూపాయలు పెన్షన్స్ రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తొలుత రోడ్లు మెరుగుపరచే కార్యక్రమాన్ని చేపట్టి గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ సంవత్సరం అన్నీ నియోజక వర్గాల్లో ప్రాధాన్యత క్రమంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పోలవరం, అమరావతి రాజధాని, వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణాలపై దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రం ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి సుమారు 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తే గత ప్రభుత్వం కేవలం 4 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని, ఈ పథకం కాలపరిమితి పూర్తి కావడంతో కేంద్ర ప్రధానమంత్రి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎంత ఆర్థిక ఒడుదుకులు ఉన్నప్పటికినీ ముఖ్యమంత్రి కృషితో మరో మూడు సంవత్సరాలు ఈ పథకాన్ని కొనసాగించేలా ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో బడ్జెట్ కేటాయింపులపై స్పష్టత ఇవ్వడం, ప్రజలకు బడ్జెట్ ముఖ్యాంశాలను వివరించడం, అలాగే రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను తెలియజేయడమే ఈ బడ్జెట్ ఔట్రీచ్ కాంపెయిన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ అవుటిచ్ కార్యక్రమం మార్చి 30 నుండి ఏప్రిల్ 4, 2026 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాలలో నిర్వహించబడుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగా లేనప్పటికినీ బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లాకు సూపర్ సిక్స్ పథకములతో కలిపి సుమారుగా రూ. 4,200 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అలాగే మార్కాపురం జిల్లా కు రూ. 2721.10 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నట్లు తెలిపారు. ఆంధ్ర




రాష్ట్ర విభజన జరిగిన సమయంలో కూడా 2014-19 కాలంలో ప్రణాళికాబద్ధంగా వృద్ధి రేటును పెంచుకుంటూ ముందుకు పోవడం జరిగిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన గడిచిన 22 కాలంలో ఆదాయ వనరులను పెంచుకుంటి పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే లక్ష్యంతో ముందుకు పోవడం జరుగుచున్నదని, రాష్ట్ర ప్రజలు బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంను అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ బడ్జెట్ ఔట్రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమం ఉద్దేశంను, రాష్ట్ర ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులను, వాటిని అధికమించేలా తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగా లేనప్పటికినీ పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లాకు సూపర్ సిక్స్ పథకములతో కలిపి సుమారుగా రూ. 4,200 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అందులో ఎన్‌టిఆర్ భరోసా పథకం క్రింద రూ. 1149.68 కోట్ల రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద రూ. 311.98 కోట్ల రూపాయలు, అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూ. 163.15 కోట్ల రూపాయలు, దీపం-2 పథకం క్రింద రూ. 85.43 కోట్ల రూపాయలు, స్త్రీ శక్తి పథకం క్రింద రూ. 42.52 కోట్ల రూపాయలు, ఆటో డ్రైవరు సేవలో పథకము క్రింద రూ. 12.93 కోట్ల రూపాయలు మరియు మత్స్యకార భరోసా పథకం క్రింద రూ. 11.08 కోట్లు ప్రకాశం జిల్లాకు కేటాయించటం జరిగినది. సూపర్ సిక్స్ పథకములకు మొత్తం రూ. 1776.77 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగినది, సూపర్ సిక్స్ పథకములు కాకుండా మిగతా పథకములకు జిల్లాకు రూ. 2,423.14 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగిదన్నారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ యం విజయ సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ, వ్యయాలను అంచనావేసు కుంటూ ప్రజల ఆశయం కోసం ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తుందని అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో ప్రకాశం జిల్లా కోసం 4వేల200 కోట్ల రూపాయలు మార్కాపురం జిల్లాకు 2వేల725కోట్ల రూపాయలు కేటా యించడంజరిగిందని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల మండలాల అవసరా లను దృష్టిలో పెట్టు కొని బడ్జెట్ కేటా యించడం జరుగు తుందని ఆమె చెప్పారు. ప్రభుత్వం బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు అభివృద్ధి పథకాలకు మరియు సూపర్ సిక్స్ కార్య క్రమాలను అమలు చేయడానికి నిధులు ఖర్చు చేస్తుందని అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ బడ్జెట్ ప్రజలకు చేరువ చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. రాష్ట్ర బడ్జెట్ గురించి ప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహన కల్పించడానికి చర్య లు తీసుకుంటామని ఆమె చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ప్రజలకు బడ్జెట్ ముఖ్యాంశాలను వివరించడం, అలాగే రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్య మన్నారు. మొత్తం జిల్లా బడ్జెట్ వివరాలు, వివిద శాఖల కేటాయింపులు, మరియు స్వర్ణ ఆంధ్ర విజన్ కింద ఉన్న కీలక పనితీరు సూచికల పై చర్చ, అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా ఉద్యోగుల వేతనాలు మరియు ఇతర ఖర్చులు వల్ల ఏర్పడుతున్న ఆర్థిక ఒత్తిడి గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని, ప్రజలు కూడా ఈ బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమం పై అవగాహన కల్పించుకోవాలన్నారు. ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులపై స్పష్టత ఇచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అవుట్ రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలలో మార్చి 30 నుండి ఏప్రిల్ 4, 2026 వరకు నిర్వహించబడుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధికమించి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేసుకోవాలంటే రాష్ట్ర ఆదాయ వనరులను పెంపొందించు కావాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ గురించి ప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రా నికి ఎంత ఆదాయం వస్తున్నది, ఏ విధంగా ఖర్చు పెట్టవచ్చు, ఖర్చు పెట్టె విదాన్నాని క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత, దాంట్లో ఎంత చేయగలమని కింద స్థాయి వరకు తీసుకువెల్లడమే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, మార్కాపురం జిల్లాల జాయింట్ కలెక్టర్లు కల్పనా కుమారి, పులి శ్రీనివాసులు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ బజార్ చైర్మన్‌గా పల్లపోతు వెంకటేశ్వర్లు




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సూపర్ బజార్ చైర్మన్‌గా పల్లపోతు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లుగా పులివర్తి అజయ్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చేత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ బజార్ ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రజలకు అందుబాటు రేట్లలో నిత్యవసర వస్తువులు ఉంచాలని, నిత్యవసర వస్తువులను నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా తక్కువ ధరలలో ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. అనంతరం కమిటీని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించగా ముఖ్య అతిథులను నూతన కమిటీ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం






అమరావతి చట్టబద్ధత కోసం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసిన అనంతరం చట్ట సవరణ చేసి బిల్లును పార్లమెంటుకు పంపామని అది కూడా పార్లమెంటులో పాస్ అయిందని చెప్పారు. ఆంధ్రా రాజధాని అమరావతికి చట్టబద్ధతకు సహకరించిన ప్రధాని మంత్రి మోదీ గారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ గ్రామంలో 2 ఎకరాలలో పశువుల వసతి గృహనికి శంకుస్థాపన చేశామని ఇది రైతులకి బాగా ఉపయోగపడుతుందన్నారు. ఇది రైతుల ప్రభుత్వం అని వారి సంక్షేమం కొరకు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ మీ భూమి - మీ హక్కు కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని ఆయన కొనియాడారు. సాంకేతికతతో కూడిన నూతన పట్టా దారు పాసుపుస్తకాలు ప్రజలకి చాలా ఉపయోగకరమన్నారు. ఈ నూతన పాసుపుస్తకాలు ఇవ్వటం ద్వారా రెవెన్యూ సమస్యలు తగ్గుతాయన్నారు. నిర్థిష్టమైన హద్దులు, ఎంత పొలం ఉంది, లొకేషన్ వంటి ఎన్నో రకాల మంచి విషయాలు ఉన్నాయన్నారు. మంత్రి ఏ పని చేసిన వినూత్నంగా ఉంటుందని, మంత్రి గారి చొరవతో ముప్పవరం గ్రామంలో పశువుల వసతి గృహానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. ప్రస్తుతం 25 పశువులు ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి ఇంకా పెంచేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బడ్జెట్ గురించి ప్రతి కుటుంబానికి తెలియజేస్తాం అన్నారు. రాష్ట్రనికి పెట్టుబడులు తీసుకురావటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొండేపిలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఇవి పరిష్కరించడానికి ప్రత్యేక అధికారులని నియమించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరావు, కొండేపి ప్రత్యేక అధికారి కళావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 2)

శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత కి ఆలయ కమిటీ తరపున యక్కలి కాశీవిశ్వనాథం కమిటీ సభ్యులు గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఆర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల్లేని పాస్ పుస్తకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం




# గత పాలన అస్తవ్యస్తం – పారదర్శకంగా కూటమి పాలన

- ప్రజా సంక్షేమం, అభివృద్ధి సమన్వయం దిశగా బడ్జెట్ అమలు
- పిచ్చి లెక్కలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది
- గత ప్రభుత్వం కేంద్ర నిధులను దారి మళ్లించింది
- సీఎఫ్ఎంఎస్‌తో పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం
- ప్రతి రూపాయి జవాబుదారితనం ప్రభుత్వ లక్ష్యం
- ఆర్థిక క్రమశిక్షణ ఫలితంగా నెలకు రూ.700 కోట్ల ఆదా
- బాధ్యతాయుత పాలనతో ప్రజల నమ్మకం సాధిస్తాం
- బడ్జెట్ అవుట్ రీచ్ రివ్యూలో ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 2)

గత ప్రభుత్వంలో అమలైన అస్తవ్యస్త ఆర్థిక విధానాలు రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని, వ్యవస్థలన్నీ కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. 2026-27బడ్జెట్ అవుట్‌రీచ్ రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలనలో "పిచ్చి లెక్కలు" చూపించి ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, వ్యక్తిగత ఇష్టారాజ్యాలతో పరిపాలన నడిపిన తీరు రాష్ట్రానికి భారీ ఆర్థిక నష్టం కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో యజమానే దొంగలా వ్యవహరించిన పరిస్థితి నెలకొనడంతో నూటికి 90 శాతం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి చెందిన సుమారు 70 శాఖల నిధులు దారి మళ్లించబడ్డాయని, ప్రభుత్వ సొమ్ము అక్రమంగా వినియోగించబడిందని పేర్కొన్నారు. ఆ కారణంగా కేంద్ర పథకాల అమలు స్తంభించిపోయి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు నిలిచిపోయాయని చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ తప్పిదాలను సరిదిద్దే దిశగా క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎఫ్ఎంఎస్ విధానం ద్వారా పారదర్శక ఆర్థిక నిర్వహణను అమలు చేస్తున్నామని, ప్రతి రూపాయి వినియోగంపై పూర్తి జవాబుదారితనం కల్పించామని వివరించారు. ఆర్థిక క్రమశిక్షణతో ప్రతి నెల రూ.700 కోట్లకు పైగా ఆదా సాధిస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను వ్యవస్థబద్ధంగా అమలు చేస్తూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ బాధ్యతాయుత పాలనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలను చైతన్యం చేస్తూ పారదర్శకత, బాధ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ రాష్ట్రానికి నిధులు తిరిగి వచ్చేలా కృషి జరుగుతోందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి రూపాయి ఖర్చు చేసే విధంగా ఆర్థిక నియంత్రణ పాటిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

**గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి**

గ్రామాల్లో అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు సమన్వయంతో కృషి చేయాలని ప్రత్యేక అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. ఎంపీడీవోతో కలిసి సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పారిశుద్ధ్యం, కరెంట్ బిల్లుల చెల్లింపులకు మొదటి ప్రాధాన్యం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులన్నీ నీటితో నింపేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. అలాగే ప్రతి గ్రామంలో బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని, హౌసింగ్ లబ్ధిదారులకు పీసీలు (పర్మిషన్ సర్టిఫికెట్లు) త్వరితగతిన అందించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్కెటింగ్ ఏడి రమేష్ బాబు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 2)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో గురువారం అమరావతి రాజధాని చట్టభద్రత బిల్లులు పార్లమెంట్ లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక నవ్య ఆంధ్ర నిర్మాణంలో ఇది ఒక చారిత్రక అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, మన్యం రమణయ్య, తానికొండ మహేంద్ర, రాపూరి కోటేశ్వరమ్మ, పల్లపోతు రమేష్ బాబు, ఉన్నం శ్రీనివాసరావు, సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, ఎర్ర నరేంద్ర, డి మధుబాబు, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుక కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఏప్రిల్ 2)

సీఎస్‌పురం పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు మన్నేపల్లి మహేంద్ర కుమార్తె మధు శ్రీ ఓణీల వేడుక గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్, టీడీపీ యూత్ నాయకులు మన్నేపల్లి రవి, బోయిన రాయుడు, మాల్యాద్రిరెడ్డి, మన్నేపల్లి నవీన్, కటికాల రమేష్, కంఠ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 2)

మండలంలోని లింగోరగుంట గ్రామంలో గురువారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

### ఎస్ఐ సూరెడ్డి రాజేష్ స్ట్రాంగ్ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 2)

పొదిలి పట్టణం, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఎస్ఐ సూరెడ్డి రాజేష్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే నిర్వాహకుల పైనే కాకుండా ఆడేవారి పై కూడా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్‌లైన్ యాప్‌లు, వాట్సాప్ గ్రూపులు, టెలిగ్రామ్ వేదికగా బెట్టింగ్ నిర్వహించే వారి పై సైబర్ క్రైమ్ విభాగం నిశిత నిఘా ఉంచిందన్నారు. లాడ్జీలు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. క్రికెట్‌ను క్రీడగా ఆస్వాదించండి. బెట్టింగ్ వ్యసనానికి బానిసలై కష్టపడి సంపాదించిన డబ్బును, విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు. తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ, వారు చెడు మార్గాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయన్నారు. జూదం వల్ల అప్పుల పాలై కుటుంబాలను రోడ్డున పడేయకండి. సామాజిక బాధ్యతగా అందరం కలిసి బెట్టింగ్‌ను అరికడదామని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

# నిరక్షరాస్యత వలన సమాజంలో బాల్య వివాహాలు, వరకట్న దురాచారాలు

### జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)

ఆర్థికంగా వెనుకబాటు తనము నిరక్షరాస్యత వలన సమాజంలో బాల్య వివాహాలు, వరకట్న దురాచారాలు వంటి దురాచారాలు ఎక్కువయ్యాయని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం ఒంగోలు పట్టణంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు మరియు సూపర్వైజర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనలు మేరకు జిల్లా వ్యాప్తంగా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవాధికార కమిటీలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. బాల్య వివాహాలు చేయటం వలన సంబంధిత తల్లిదండ్రులు, బంధువులతో పాటు పెళ్ళి కార్యక్రమం నిర్వహించిన మత పెద్దల సైతం చట్ట ప్రకారం శిక్షార్హులని ఈ విషయాల మీద అన్ని రకాల మత పెద్దలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భారతీయ సమాజంలో ఎన్నాళ్ళుగా ఉన్న వరకట్న దురాచారం తగ్గినట్టు అనిపిస్తున్న వాస్తవిక సమాజంలో వేరువేరు రూపాయలలో ఎక్కువగానే ఉందని, అవగాహన కలిగి ఉండవలసిన చదువుకున్న వారి సైతం వీటిని ప్రోత్సహించడం ఎంత దురదృష్టకరమని చట్టపరంగా కట్నం ఇవ్వటం, తీసుకోవటం అనేది నేరమని అన్నారు. అదేవిధంగా బాలబాలికల పట్ల లైంగిక దోపిడీ ఎక్కువగా తెలిసిన వ్యక్తుల ద్వారా, బంధుత్వం ముసుగులో జరుగుతాయని, ఈ విషయం మీద పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం పిల్లలు గమనిస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవ కమిటీలు అర్హులైన వారికి అందించే ఉచిత న్యాయ సాయం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వనైల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ బి రత్న ప్రసాద్, ప్రొవిషన్ అధికారి కే శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సర్పంచ్‌లను ఘనంగా సత్కరించిన వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 2)

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 5 మండలాల సర్పంచ్‌లకు పదవీ విరమణ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గత ప్రతిపక్షంలో టీడీపీ సర్పంచ్ లు వైసీపీ ప్రభుత్వ ఒత్తిడులను సైతం నిల్చొని ప్రజలకు సేవ అందించడం హర్షనీయమని, వారి సేవ ఆదర్శం అని కొనియాడారు. మండలంలోని దేవరాజుగట్టు సర్పంచ్ మెట్లు లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, చేర్లపల్లి సర్పంచ్ ఆకుముల శ్రీనివాసరెడ్డి, గుండంచెర్ల సర్పంచ్ రామకృష్ణారెడ్డిని ఇన్చార్ ఎరిక్షన్ బాబు ఘనంగా సన్మానించారు. టీడీపీ సర్పంచ్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 5 మండలాల టీడీపీ సర్పంచ్‌లు, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఉంచిన కమర్షియల్ సిలిండర్‌లు సీజ్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 2)

ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావుకి వచ్చిన సమాచారం మేరకు ఒంగోలు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్మెంట్ సీఐ రాఘవరావు, నాగేశ్వరావు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌భాస్కర్, సిబ్బంది కందుకూరు పట్టణంలోని కుసుమ ఎలక్ట్రానిక్స్ నందు షాపు యజమాని కొల్లూరి శ్రీనివాసరావు అక్రమంగా 34 కమర్షియల్ సిలిండర్లు నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎటువంటి అనుమతులు, లైసెన్స్ లేకుండా సిలిండర్‌లను నిల్వ వుంచి అధిక ధరలకు అమ్ముతున్నాడని, అంతట వాటిని సీజ్ చేసి సుచిత భారత్ గ్యాస్ ఏజెన్సీ కందుకూరు వారికి అప్పగించి, సిలిండర్‌లను అక్రమ నిల్వ, అధిక ధరలకు అమ్ముచున్నట్లు నిర్ధారించి, శ్రీనివాసరావు పైన తగిన చర్య నిమిత్తం 6ఏ కేసును ఒంగోలు జాయింట్ కలెక్టర్ కోర్ట్‌లో నమోదు చేసినట్లు నిర్ధారించారు.

# జై అమరావతి అంటూ కదం తొక్కిన వినుకొండ

## రాజధాని బిల్లు ఆమోదంతో వినుకొండలో కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 2)**

రాష్ట్ర రాజధానిగా అమరావతిని పటిష్టం చేయాలనే బలమైన సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టిన చట్ట సవరణ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు ఉభయ సభల నుండి చట్టపరమైన ఆమోదముద్ర లభించడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. బుధవారం లోక్‌సభలోనూ, గురువారం రాజ్యసభలోనూ ఈ బిల్లు విజయవంతంగా ఆమోదం పొందడంతో అమరావతికి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభించింది. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుతో వినుకొండ పట్టణంలో కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు అత్యంత ఉత్సాహంతో భారీ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలో నాయకులు జాతీయ జెండాలను చేతబూని "జై అమరావతి.. జై జై అమరావతి" అంటూ మిన్నంటేలా నినదించారు. మార్గమధ్యలో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న జి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ, అమరావతికి ఆమోదముద్ర లభించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి అమరావతి నగరం ఒక కేంద్రబిందువుగా నిలుస్తుందని ఆకాంక్షించారు. రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా వేలాది ఎకరాల భూములను త్యాగం చేయడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన విషయమని, వారి త్యాగానికి నేడు గౌరవం దక్కిందని ఆయన కొనియాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిల్లును ఆమోదించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు మద్దతు తెలిపిన పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, చంద్రబాబు నాయుడి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మల్లికార్జున రావు పేర్కొన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో అమరావతి ఒక అద్భుతమైన మహానగరంగా రూపుదిద్దుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రదర్శనలో కూటమి పార్టీల కార్యకర్తలు, స్థానిక నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని చాటారు.

# రాష్ట్రానికి రాజధాని అమరావతే రాష్ట్రం యావత్తు అమరావతికి జై కొట్టింది

### పర్చూరులో అమరావతి చట్ట బద్ధత బిల్లు ఆమోదం పట్ల సంబరాలు
### బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి
### రెండు కిలోమీటర్లు బైక్ నడిపిన ఎమ్మెల్యే
### బొమ్మల సెంటర్లో బాణాసంచా కాల్చిన నేతలు
### అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలకు పూలమాల
### స్వీట్లు పంచుకున్న నేతలు
### ప్రధాని మోదీ, అమిత్ షా చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు
### రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 2)**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో పర్చూరులో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, "రాష్ట్రానికి రాజధాని అమరావతే అని నేడు మరోసారి దేశం ముందుకు స్పష్టం అయింది. రాష్ట్రం యావత్తు అమరావతికి జై కొడుతోంది" అని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రైతుల త్యాగాలకు న్యాయం జరిగిందని, ఇది తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టిన రోజు అని పేర్కొన్నారు.

సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే బైక్ ర్యాలీలో పాల్గొని సుమారు రెండు కిలోమీటర్ల మేర స్వయంగా బైక్ నడిపారు. బొమ్మల సెంటర్‌లో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమరావతి కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారని, వారి త్యాగం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. 1600 రోజులపాటు నిరంతరంగా పోరాడిన రైతులు, మహిళల ఉద్యమానికి సెల్యూట్ తెలిపారు. ఆ సమయంలో మహిళలపై జరిగిన దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని విమర్శించారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిందని, 12 ఏళ్లుగా రాజధానిపై అస్పష్టత కారణంగా అభివృద్ధి, పెట్టుబడులు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ఎన్నికల ముందు అమరావతి అని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన వైఖరిని ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "వికసిత్ భారత్" సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాది పడుతోందన్నారు. "అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదు... ఇది తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక, రైతుల త్యాగాలకు గుర్తు" అని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మాచారి , పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, ఫ్యాక్టరీ శ్రీనివాసరావు, శేఖర్ బాబు , స్థానిక నాయకులు, కూటమి పక్షాల కార్యకర్తలు,

పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## వన్ కే డోనర్స్ క్లబ్ 2026 - 27 సంవత్సరానికి సంబంధించి సభ్యుల రెన్యువల్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**

గురువారం సాయంత్రం ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అనుబంధంగా నడిచే వన్ కే డోనర్స్ క్లబ్ 2026 - 27 సంవత్సరానికి సంబంధించి సభ్యుల రెన్యువల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సభ్యత్వాన్ని 12 వేల రూపాయలు చెల్లించి పునరుదించుకున్నారు ప్రస్తుతం వన్ కే డోనర్స్ క్లబ్ లో 500 మంది సభ్యులు ఉన్నారు ఈ సంవత్సరంలో 2000 మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా క్లబ్ పని చేస్తుందని ప్రకాశం జిల్లాలో విద్య వైద్యం క్రీడలు స్వయం ఉపాధి వంటి విషయాలలో సహాయం చేయటం జరుగుతుందని మండవ మురళీకృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు కామని చినబాబు పోలినేని వెంకటేశాన్, మున్నంగి రాజశేఖర్ ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మందాడి రాఘవరావు, పావులూరి పద్మజ, దివి రమేష్ బాబ, మండవ సుబ్బారావు, గోగినేని శ్రీనివాసరావు, గోగినేని రామారావు, పోతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఏప్రిల్ 2)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా సియస్‌పురం మండలం సియస్ పురం టౌన్‌లో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో హైస్కూల్ మైదానంలో స్వచ్ఛ రథం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, నాయకులు శ్రీనివాస్‌వర్మ, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ వెంగయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మాలకొండయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, సియస్‌పురం టౌన్ అధ్యక్షులు బత్తుల వేంకటాద్రి, మండల రైతు ఉపాధ్యక్షులు గజ్జల కోటిరెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి వెంకట కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసు రత్నం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి రవి, మండల తెలుగు యువత అధ్యక్షులు వెంకటస్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బోయిన మాలకొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు పోకల మాల్యాద్రి, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణంరాజు, చింతపూడు గ్రామ పార్టీ అధ్యక్షులు గురుకృష్ణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుంటూరులో చికిత్స పొందుతున్న డప్పు కళాకారుడికి పెన్షన్ అందజేత



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 2)**

పుల్లలచెరువు గ్రామ పంచాయతీకి చెందిన లింగంగుంట్ల ఏసోబు ఫిబ్రవరి నెలలో గుంటూరులో ద్విచక్ర వాహనం నడుపుతూ ప్రమాదానికి గురయ్యారు. ఆ ఘటన తర్వాత ఆయన గుంటూరులోని లలిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ కారణంగా ఆయనకు అందాల్సిన డప్పు కళాకారుల పెన్షన్ రెండు నెలలుగా తీసుకోలేకపోయారు. అతని కుటుంబ సభ్యులు ఎంపీడీవోను కలిసి గుంటూరులో ఉన్న అతనికి పెన్షన్ అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో మరియదాసు సూచనల మేరకు సచివాలయంలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి శ్రీను నాయక్ గుంటూరు వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సమయానికి స్పందించి పెన్షన్ అందేలా చేసిన ఎంపీడీవో మరియదాసు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రీను నాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**

ఒంగోలులో స్వాతి కల్యాణ మండపం దగ్గర మైనంపాడు గ్రామ వాస్తవ్యులు మాదాల నరసయ్య కి వారి నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.6,09,999 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మద్దిపాడు మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మల్లవరపు రామకృష్ణరెడ్డి, నల్లూరి కృష్ణారావు, పాటిబండ్ల రాము, దివి పున్నారావు, మలినేని వెంకటేశ్వర్లు, బోడపాటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓప్టి కార్ట్ షో రూమ్ ప్రారంభం

### షోరూమును ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**

స్థానిక కోర్టు సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఒప్టికార్ట్ షో రూమ్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, కంటి చూపు స్పష్టంగా కనిపించే బ్రాండెడ్ కళ్ళజోళ్లను తక్కువ ధరలకు అందించాలని షాపు యాజమాన్యానికి సూచించారు. అంతేకాకుండా షోరూమ్ దినదిన అభివృద్ధి చెందాలని, మరిన్ని బ్రాంచీలను ప్రారంభించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో షోరూం యజమానులు యు వీరయ్య, ఎస్ జగదీశ్వరరావు, మార్కెట్ యాడ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, మాజీ కార్పొరేటర్ తిప్పర పల్లి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# మండవారిపాలెం గ్రామంలో రూ.2.90 కోట్లతో అభివృద్ధి



## ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**

ఒంగోలు మండలం మండవారి పాలెం గ్రామంలో 21 నెలల కాలంలో రూ.2.90 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. మండువారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్, స్వచ్ఛ రథం, పి. ఫోర్ కార్యక్రమంలో దాతలు సహాయంతో నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న ఊరు అయినప్పటికీ సర్పంచి మండవ వెంకటసుబ్బయ్య అభివృద్ధి కార్యక్రమాలు చేయటంలో ముందున్నారని అన్నారు. 36 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధులతో విలేజ్ కి నీరు ఏర్పాటు చేసి సిబ్బంది ఉండేందుకు క్వార్టర్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ఈ గ్రామంలో లోని ప్రజలకు ఏదైనా వైద్య సహాయం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛ రథం ద్వారా గ్రామాలలో వేస్ట్ మెటీరియల్ ఎక్కడ అయిన బయట రోడ్లమీద ఉండకుండా ఈ రథానికి అందించడం ద్వారా స్వచ్ఛంగా గ్రామం ఉండటానికి అవకాశం ఉంటుందని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రారంభించిందని అన్నారు. మండవ పిచ్చయ్య చౌదరి, విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు మండవ వెంకటసుబ్బయ్య పి4 కార్యక్రమంలో భాగంగా 25 లక్షల రూపాయలు సొంత నిధులతో గ్రామంలో లైబ్రరీ, పోస్ట్ ఆఫీస్ గది, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు సమావేశం నిర్వహించేందుకు పైన అంతస్తు హాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ గ్రామంతో పాటుగా పైనుంచి వచ్చే గ్రామాల ప్రజలు హైవే కారణంగా ఇబ్బందులు పడుతున్నారని దృష్టిలో ఉంచుకొని రెండు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మినీ బైపాస్ ఏర్పాటు చేశామని ఈ ప్రాంత ప్రజలందరూ కూడా మంగమ్మ కాలేజీ వద్దకు నేరుగా చేరుకునే అవకాశం ఉంటుందని త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మానవ హక్కులు, యాంటీ కరప్షన్ అసోసియేషన్ సభ్యులు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 2)**

ఈ నెల 2వ తేదీన మానవ హక్కులు, అవినీతి వ్యతిరేక అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు బయ్యాపునేని వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ ఎం విజయ సునీతని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరను కలిసిన వారిలో హ్యూమన్ రైట్స్ అవినీతి వ్యతిరేక అసోసియేషన్ ఏపి, తెలంగాణ బోర్డు అఫ్ డైరెక్టర్ పిల్లిపోగు చరణ్, వినయ్ కుమార్, మార్కాపురం జిల్లా చైర్మన్ యక్కలి శ్రీనివాసులు, మార్కాపురం మండల మెంబెర్ సింగారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జిఎఫ్‌ఎల్‌ఎన్ జిల్లాస్థాయి పోటీల విజేతలకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 2)**

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిన్న జరిగిన జి ఎఫ్ ఎల్ ఎన్ జిల్లాస్థాయి పోటీలకు ఆంధ్ర రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఒకటి నుండి ఐదు తరగతులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన జిల్లా స్థాయి విజేతలను వారు అభినందనలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 21 మండలాల ఎంఈఓ లు జిల్లా అధికారులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశంలో పొదిలి పట్టణానికి చెందిన దాతలైన హబీబుల్లా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కరిముల్లా బేగ్‌ను గౌరవ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి సత్కరించి వారి యొక్క సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ సమాజంలో తోటి వారికి సాయపడాలని హృదయం ప్రతి ఒక్కరికి ఉండాలని వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

# పర్చూరు సీహెచ్‌సీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడేషన్‌కు కృషి**

**బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**వైద్యులతో ఎమ్మెల్యే ఏలూరి సమీక్ష**



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 2)**

పర్చూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను అన్ని సౌకర్యాలతో కూడిన ఆదర్శ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్చూరు ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. వైద్యుల ఖాళీలను భర్తీ చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా అన్ని వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభంతో అత్యవసర సమయంలో రోగులకు రక్తం అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఇది ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఇక "కంప్లీట్ డెంటిషియన్" వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా పలువురు రోగులకు ఉచితంగా దంతాలు అమర్చిన వైద్యులను ఎమ్మెల్యే అభినందించారు. సేవా భావంతో పనిచేస్తున్న వైద్యుల కృషి ప్రశంసనీయమని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, సదుపాయాలపై వైద్యులతో సమీక్షించిన ఎమ్మెల్యే, రోగులకు మెరుగైన చికిత్స అందించే దిశగా మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశమని, అందుకు అనుగుణంగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వాణిజ్య విభాగవ నేత మామిడిపాకా హరి ప్రసాద్ దుప్పట్లు, పిల్లోసు, పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మాచారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌమ్య మోసెస్, వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఏప్రిల్ 2)**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం టంగుటూరు మండలంలోని శివపురం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్లు, సైడ్ కాలువలు ప్రారంభోత్సవం, 5 లక్షలతో ఎంపీపీ స్కూల్ అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శివపురంలో 20 లక్షలతో సి.సి రోడ్లు గ్రామాన్ని అన్ని రకాలుగా అబివృద్ధి చేస్తున్నామని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అబివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు అమలు చేయటంలో ముందుందన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక అభివృద్ధి , సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఎన్నికల హామీలో బాగంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున నగదును అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి అన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామనారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్ద మొత్తంలో పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఆయన చెప్పారు. ప్రజలకి చెప్పినవి అమలు చేయడంతోపాటు, చెప్పనవి కూడా అమలు చేశామన్నారు. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, టంగుటూరు తహసీల్దార్ ఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.





## అమరావతి చట్టబద్ధం అనందకరం గూడూరి ఎరిక్షన్ బాబు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 2)**

అమరావతి చట్టబద్ధం ఆనందకరమని యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి పార్లమెంట్‌లో ఆమోదం పొందిన సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, నందమూరి తారక రామారావు, అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమరావతి రాష్ట్ర రాజధానిగా నిలవడం ఎంతో సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో రాజధానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్టబద్ధ రక్షణ కల్పించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల విజయం అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, ఏప్రిల్ 2)**

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ ట్రస్ట్ చైర్మన్ నాయకులు శ్రీనివాస్ వర్మ, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ వెంగయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మాలకొండయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, సియస్‌పురం టౌన్ అధ్యక్షులు బత్తుల వేంకటాద్రి, మండల రైతు ఉపాధ్యక్షులు గజ్జల కోటిరెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి వెంకట కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే వై యేసు రత్నం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బి రవి, మండల తెలుగు యువత అధ్యక్షులు వెంకటస్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బోయిన మాలకొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు పోకల మాల్యాద్రి, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణంరాజు, ప్రసాద్, శ్రీను, చింతపూడు గ్రామ పార్టీ అధ్యక్షులు గురు కృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కమనీయంగా, రమణీయంగా హరిహర శాంతి కళ్యాణ మహోత్సవం

## కన్నుల పండువలా నగరోత్సవం




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 2)

బుధవారం సాయంత్రం జరిగిన శ్రీ హరిహర క్షేత్ర సర్వ దేవతల నగరోత్సవం నయనా నందకరంగా సాగింది. శ్రీ హరిహర క్షేత్రంలో బుధవారం రాత్రి హరి హర శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు కళ్యాణం ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం అధ్వర్యంలో వైష్ణవ, శైవ ఆగమం ప్రకారం శిద్దా కుటుంబ సభ్యులచే శాంతి కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహింపచేశారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు హరి హర శాంతి కల్యాణం పునస్కరించుకొని స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, రజిత యజ్ఞోపవేతం, ప్రత్యేక ముత్యాల తలంబ్రాలు, పూలు, పండ్లు నూతన వస్త్రాలు సమర్పించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామాలు, భక్తుల సందడి నడుమ శివ కేశవ కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం ప్రధాన ఘట్టం మంగళ సూత్ర ధారణ అత్యంత కన్నుల పండువలా నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు,



కుటుంబ సభ్యులతో కలసి శివ కేశవులకు ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. కళ్యాణ మహోత్సవం వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.కళ్యాణ మహోత్సవం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు మాట్లాడుతూ శ్రీ హరిహర క్షేత్రం 20 వ వార్షోత్సవం సందర్భంగా నిర్వహించిన శాంతి కళ్యాణంలో,నగరోత్సవం పాల్గొనడం సంతోషంగా ఉందని శివ కేశవుల కృపతో సమస్త మానవాళి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ణి ప్రార్దించినట్లు తెలిపారు. అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా పాండురంగరావు దంపతులకు, శిద్దా సుధాకర్ దంపతులకు, శిద్దా సుధీర్ దంపతులకు, శిద్దా బాలాజీ దంపతులకు, శిద్దా సురేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు, వేద ఆశీర్వదాలు అందచేసారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికి కళ్యాణ తలంబ్రాలు, తీర్థప్రసాదాలు, అల్పాహారం





అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా హనుమంతరావు, శిద్దా సాయి బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శ్రేయోభిలాషులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరావతి రాజధాని సంబరాలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 2)

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు అమరావతి బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన సందర్భంగా ఉన్నత విద్యాశాఖ వారి ఆదేశాల అనుసరించి కళాశాల సిబ్బంది,




విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున హర్షద్వానాల నడుమ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి రాజధాని లేకుండా ఉన్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పార్లమెంటు ద్వారా అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్ణయిస్తూ, బిల్లు ఆమోదం పొందడం హర్షించి తగిన విషయమని తెలియజేశారు.

ఇకనుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని మనం గర్వంగా చెప్పుకోవచ్చు అని ఆయన ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులు అందరూ జై అమరావతి అని నినదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల నూతన తహసీల్దార్‌గా ఏ రవిశంకర్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 2)

మండల నూతన తహసీల్దార్‌గా ఎ రవిశంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో 22ఏ భూములు, రీ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాలు, తదితర అంశాలు చర్చించడం జరిగింది. బాధ్యతగా పనిచేయాలని సూచనలు చేశారు. సమావేశంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# అమరావతికి చట్టబద్ధత పై మండల ప్రజలు హర్షం

## స్టేట్ బ్యాంకు వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సవ ర్యాలీ

## మార్మోగిన జై అమరావతి నినాదం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 2)



రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉలవపాడు మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కూటమి పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. మోదీ, చంద్రబాబు న్యాయకత్వం వర్ధిల్లాలి, జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, మండల క్లస్టర్ ఇంచార్జ్ బెల్లం కృష్ణమోహన్, పోలు బోయిన శ్రీనివాసులు, అమరనేని రాములు, దేవినేని హనుమంతరావు, నెలటూరి ఆదాం, జాజుల రవి, తమ్మినేని శ్రీనివాసరావు, కొల్లి అభిలాష్, తాతిరెడ్డి, పటాన్ షావుల్, బాపనపల్లి సుబ్రహ్మణ్యం, గోత్తుల జనార్ధన్, దార్ల కోటేశ్వరరావు, ఎస్కె ఖాదర్, ఎస్ కే బాబు, అంచుపోగు వాసు, నాలం పరమేశ్వరరావు, గంటా కృష్ణ, బడితల శివప్రసాద్, షాజహాన్, కత్తి నారాయణ, గంగాధర్, బాపనపల్లి పవన్ కుమార్, పెద్దినేని కొండప నాయుడు, కనకారావు, ఎస్కే రఫీ, ఎంజి సాజిత్, బత్తిన రమేష్, రాచగర్ల శివకుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 2)

మండలంలోని చాగోళ్లు గ్రామం ఇందిరా నగర్‌లో ఊట్ల శంకరరావు రాజేశ్వరిల కుమారుడు వేణుగోపాల్, స్వాతిల వివాహ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆక్రమణలు తొలగించిన తహసీల్దార్ చిరంజీవి


(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 2)

మార్కాపురం గ్రామంలోని సర్వే నెం.695 లో ఎ.0.35 సెంట్లు చెరువును షేక్ మహబూబ్ బాషా, భాషా అను ఇరువురు గుంజలు పాతి, పచ్చని పట్టా చుట్టుతా చుట్టి ఆక్రమించారు. సదరు విషయం తెలుసుకున్న తహసీల్దార్ కె చిరంజీవి వెంటనే వెళ్లి భూమిని పరిశీలించి, చెరువు పోరంబోకు అని నిర్ధారణకు వచ్చి వెంటనే అట్టి అక్రమణలను తొలగించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆక్రమించిన వారి పై చర్య తీసుకునే విధంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూములు అక్రమణలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# అమరావతికి చట్టబద్ధత పై కందుకూరు ప్రజల హర్షం

## ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సవ ర్యాలీ
## మార్మోగిన జై అమరావతి నినాదం


(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 2)

రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ కందుకూరు పట్టణంలో గురువారం సాయంత్రం పెద్ద ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఉత్సవ ర్యాలీ జరిగింది. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం కొనసాగగా మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మోదీ, చంద్రబాబు న్యాయకత్వం వర్ధిల్లాలి, జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సహా పలువురు నేతలు పూలమాలవేసి ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద శివరాం మాట్లాడుతూ రాజధాని కోసం 33 వేలఎకరాలు ఇచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టినా, రాజధానిని అడ్డుకోవాలని చూసినా, చివరకు ధర్మమే గెలిచిందన్నారు. ప్రధానమంత్రి మోడీ సహకారంతో పార్లమెంటు ఉభయ సభల్లో రాజధానికి చట్టబద్ధత ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పట్టుదలతో, భావితరాల భవిష్యత్తు కోసం అమరావతిని విశ్వ నగరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రజలంతా ఆయనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ తీర్మానం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తుంటే... జగన్ మాత్రం ఇంకా సిగ్గు లేకుండా ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని జగన్ భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక తిరుగు లేదన్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు, రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. కేంద్రం సహకారంతో రాజధాని అత్యద్భుతంగా తయారవుతోందని ప్రశంసించారు. కార్యక్రమం చివరిలో బాణాసంచా కాలుస్తూ.. స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, మహిళా నేతలు తల్లపనేని పార్వతి, శ్రీలక్ష్మి అత్తంటి శ్రీలక్ష్మి, దాక్షాయణి, మీనా, సృజన, నారాయణమ్మ, సోమమ్మ, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ ప్రథమ పౌరులకు వీడ్కోలు సభ

## చేసిన అభివృద్ధి పనులపై కొనియాడిన ప్రజాప్రతినిధులు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 2)

మండల కేంద్రంమైన తర్లుపాడు లోని స్థానిక మండలపరిషత్




కార్యాలయంలో గత ఐదు సంవత్సరాల పాటు గ్రామ సర్పంచులుగా పదవీ బాధ్యతలు కొనసాగించి ఏప్రిల్ 2వ తేదితో కాలపరిమితి ముగియడంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు మండలపరిషత్ అధ్యక్షురాలు సూరెడ్డి భూలక్ష్మిసుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంపీడీఓ జయరాంనాయక్, డిప్యూటీ ఎంపీడీఓ రాఘవరావు, ఏఓ బుర్రి చంద్రశేఖర్‌లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, అధికారులు కలసి సంయుక్తంగా మాట్లాడుతూ గ్రామానికి సర్పంచులు పట్టుకొమ్మలాంటి వారన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచులు వైఎస్ఆర్ పార్టీ వారే ఎన్నిక కావడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమన్నారు. వీరు గ్రామ ప్రజలకనుగుణంగా గ్రామములో మౌలిక వసతులు కల్పిస్తారన్నారు. అనంతరం మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్దమస్తాన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఎంతో వ్యయ ప్రయాసలకులోనైనప్పటికీ ఐదు సంవత్సరాల పాటు పంచాయితీల అభివృద్ధికి ప్రతి సర్పంచ్ శక్తి వంచన లేకుండా తమ వంతు కృషి చేసారన్నారు. దీంతో ప్రజా ప్రతినిధులు ప్రజల అభినందనలు పొందారన్నారు. అనంతరం సర్పంచులందరిని ఎంపీపీ, అధికారులు, ఎంపిటీసీలు శాలువాలతో పూలమాలలు వేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డి, ఎంపీడీవో జయరాం నాయక్, డిప్యూటీ ఎంపీడీవో రాఘవరావు, ఏవో బుర్రిచంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# 2014 నుంచి అమరావతిలో పరిపాలన కొనసాగించాం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)



తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత అమరావతి రాజధాని చేస్తూ 2014 నుంచి అమరావతిలో పరిపాలన కొనసాగించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటు కి పంపిన వెంటనే పార్లమెంట్లో ఎగువ దిగువ సభల్లో ఆమోదింప చేయడం హర్షనీయమని వారు అన్నారు. ఆమోదించిన సందర్భంగా రిమ్స్ నుండి చర్చి సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి చర్చి సెంటర్లో బాణా సంచా పేల్చి, కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్స్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 19 నుంచి 24 వరకు మూడు ముక్కల ఆట ఆడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపి జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధాని శాశ్వతంగా ఉండాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చట్టబద్ధత శ్రీకారం చుట్టారని తెలిపారు. సైకో మాజీ ముఖ్యమంత్రి ఆడిన మూడుముక్కల ఆటలో ప్రజలు 24 ఎన్నికల్లో బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. తొలుత రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ప్రకాశం జిల్లా ఇన్చార్జి ఆనంద్ రామనారాయణరెడ్డి జిజిహెచ్ నుండి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు మదన్, కామేపల్లి శ్రీనివాసరావు, గడ్డం ఆదినారాయణ, పాలపర్తి లక్ష్మీనారాయణ, మద్దిపాడు మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు రావుల పద్మజ, కుసుమ కుమారి, ఆర్ల వెంకటరత్నం, తమ్మిశెట్టి రమాదేవి, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఆమోదం అభినందనీయం

## ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)

ఆంధ్రుల రాజధాని అమరావతి అని పార్లమెంట్లో బిల్లు పాస్ అయినందుకు విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతిగా లోక్సభలోను రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మాట్లాడొచ్చు అమరావతి దేవతల రాజధాని అని అమరావతిని ధరణికోటగాను పిలిచారని పూర్వ శాతవాహనుల ప్రఖ్యాత ప్రాంతమని పిలిచేవారని ఏ నాగరికత అభివృద్ధి నా నదీ పరివాహక ప్రాంతాల వద్దనే అభివృద్ధి చెందుతాయని, అలాగే కృష్ణానది ఒడ్డున అమరావతి ఈ దేశంలోని గొప్ప రాజధానిగా అభివృద్ధి చెందుతాదని అన్ని వర్గాలకు ఇది ఉపయోగ పడే ప్రాంతంగా అమరావతిని రాజధాని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ అమరావతి రాజధాని ఈ దేశంలోని గొప్ప రాజధానిని ఆంధ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ అమరావతి రాజధాని అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి కంటే గొప్ప రాజధానిగా రూపాంతరం చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కంట్రోల్ అఫ్ ది ఎగ్జామినేషన్స్ జి సోమశేఖర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో సంబరాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)

అమరావతి రాజధానిగా రాజాముద్ర ఆమోదం సందర్భంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఒంగోలులోని మంగమూరు రోడ్డు మర్రిచెట్టు వద్ద ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టసభల్లో "చట్టబద్ధత" లభించిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఈ విజయాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ విజయోత్సవాల్లో భాగంగా, "జై అమరావతి.. జై ఆంధ్రప్రదేశ్" అంటూ చేసిన నినాదాలతో హోరెత్తిపోయింది.

**దీపోత్సవం, బాణాసంచా :** చారిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి తమ సంతోషాన్ని చాటుకున్నారు. అమరావతి వెలుగులు రాష్ట్రమంతటా నిండాలని ఆకాంక్షించారు. భారీగా బాణాసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు బాణాసంచా కాల్చారు, కార్యక్రమంలో మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, మల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మారినేని రాఘవ, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా పాల్గొన్నారు.

# అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక ఘట్టం



## మార్కాపురం నియోజకవర్గ పోల్ మానేజ్మెంట్ ఇంచార్జి కందుల రామిరెడ్డి









**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 2)**

అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక ఘట్టం అని మార్కాపురం నియోజకవర్గ పోల్ మానేజ్మెంట్ ఇంచార్జి కందుల రామిరెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత కల్పించడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పూల సుబ్బయ్య కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే అమరావతి అని మహానగరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూడబోతున్నామని, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు మతిభ్రమించి మావిగన్ అనే నగరాన్ని తయారు చేయాలని పిచ్చి పిచ్చి ప్రేలాపణలు పేలుతున్నాడని, అతని మానసిక పరిస్థితి బాగోలేదని అర్థమవుతుందన్నారు. ముందుగా పార్లమెంటులో అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించడంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఐదున్నర కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతి ఇక శాశ్వత రాజధానిగా ఉండబోతుందన్నారు. 2014 నుంచి 2019 సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో క్లిష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మూడు ముక్కలాట పేరుతో రియల్ ఎస్టేట్ చేయాలని చూశారన్నారు. ఆరోజు రైతులను, మహిళలను రోడ్డు మీదకు లాగి ఎంతగా హింసించారో ప్రతి ఒక్కరూ చూశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి రైతులు నిర్వహించిన యాత్రకు ప్రతి ఒక్కరూ మద్దతు పలికారన్నారు. రైతులు చేసిన పోరాటం, వారి విషయంలో జగన్ వ్యవహరిస్తున్న దుర్మార్గపు వైఖరి గురించి అందరూ అర్థం చేసుకున్నారన్నారు. ఇప్పుడు చంద్రబాబు గారు మరోసారి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఒక ప్రణాళిక బద్ధంగా అమరావతి నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇప్పటికీ కీలకమైన ల్యాండ్ మార్క్స్, రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. అక్కడ అభివృద్ధి ఎలా జరుగుతోందన్నది చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమరావతికి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించారన్నారు. కనీసం ఈ రెండేళ్లలో అయినా జగన్ బుద్ధి తెచ్చుకోకుండా మరింత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అప్పట్లో మూడు రాజధానులని, ఇప్పుడు మావిగన్ అని మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అమరావతి రాజధానిగా చరిత్రలో నిలిచిపోతుందని, ఇందులో మనమంతా ఉన్నందుకు గర్వపడాల్సిన విషయం అని అన్నారు. ఈ బైక్ ర్యాలీలో అంతకుముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మార్కాపురం మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత రావడం పై క్యాండిల్ ర్యాలీ





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 2)**

పార్లమెంటు, రాజ్య సభల్లో అమరావతి నే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించడం పై పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాత్రి స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 5 కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు నేడు చట్టబద్ధత లభించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు ముక్కలాట ఆడి రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాష్ట్ర రాజధాని అంటూ అటు పార్లమెంటు, ఇటు రాజ్యసభల్లో కూడా బిల్లు పెట్టి ఆమోదం లభించేలా కృషి చేసిందన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడం పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అద్యక్షుడు ముల్లా ఖుద్దూస్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణగీత, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ కాలేషా, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, శివాలయం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోటుపల్లి వెంకటేశ్వర్లును సన్మానించిన మండవ మురళీకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 2)**

సూపర్ బజార్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మోటుపల్లి వెంకటేశ్వర్లుని కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో గురువారం కమ్మవారి సేవా సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అలా హనుమంతరావు, పోతినేని శ్రీనివాసరావు, రావుల పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వార్డు అధ్యక్షుడు శివ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 2)**

కందుకూరు పట్టణం 27వ వార్డ్‌లో వైఎస్సార్సీపీ వార్డ్ అధ్యక్షులు చవిడిబోయిన శివ ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్ పేలి కాలికి గాయం అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శివ ఇంటికి వెళ్ళి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కందుకూరు నియోజకవర్గ నాయకులు ఉన్నారు.